నమస్తే తెలంగాణ
నిజామాబాద్, ఆదివారం 22 డిసెంబర్ 2024
SUNDAY, DECEMBER 22, 2024

## పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలి

పొతంగల్, డిసెంబర్ 21 : మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ తహసీల్దార్ మల్లయ్యకు నాయకుడు బజరంగ్ హన్మాండ్లు ఆధ్వర్యంలో స్థానికులు శనివారం వినతిపత్రం అందజేశారు. మండలంలో శాంతిభద్రతలను అదుపులో ఉంచేందుకు పోలీస్‌స్టేషన్ అవసరమని పేర్కొన్నారు. ఆయనవెంట కిరణ్, కుమ్మరి లక్ష్మణ్, పబ్బ విఠల్, నేరోళ్ల శంకర్ తదితరులు ఉన్నారు.

## మున్నూరు కాపు సంఘం సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్‌చార్జి నియామకం

పొతంగల్, డిసెంబర్ 21 : మున్నూరు కాపు సంఘం సోషల్ మీడియా బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జిగా పబ్బా శేఖర్‌ను నియమించారు. సంఘం రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎర్రం సంజీవ్ ఆయనకు నియామక పత్రాన్ని హైదరాబాద్‌లోని కార్యాలయంలో శనివారం అందజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే

ధర్పల్లి, డిసెంబర్ 21 : మండలకేంద్రంతోపాటు మండలంలోని ఇందిరానగర్ తండాలో ఎంపీడీవో బాలకృష్ణ శనివారం ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేపట్టారు. ప్రజాపాలనలో చేసుకున్న దరఖాస్తుల ప్రకారం దరఖాస్తుదారుల ఇండ్లకు వెళ్లి వివరాలను సేకరించినట్లు తెలిపారు.

## 5న సావిత్రీబాయి పూలే పురస్కారాలు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బీసీటీయూ నాయకులు

జక్రాన్‌పల్లి, డిసెంబర్ 21 : జిల్లాకేంద్రంలో బీసీటీయూ ఆధ్వర్యంలో వచ్చేనెల 5న సావిత్రీబాయి పూలే పురస్కారాలను అందజేయనున్నట్లు జిల్లా అధ్యక్షుడు మాడవేటి వినోద్‌కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఎంఈవో శ్రీనివాస్‌తో కలిసి శనివారం ఆవిష్కరించారు. జిల్లాలోని వంద మంది ఉత్తమ ఉద్యోగినులు, ఉపాధ్యాయినులకు పురస్కారాలు అందజేస్తామని తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కంచరి రవికుమార్, మండల అధ్యక్షుడు మాణిక్యంగౌడ్, సత్యనారాయణ, విజయ్‌కుమార్, ప్రవీణ్ గౌడ్, శంకర్, రఘు, రాములు పాల్గొన్నారు.

## ఇంధన పొదుపు ముగింపు వారోత్సవాలు



విద్యార్థులకు మెమొంటోలు అందజేస్తున్న రెడ్‌కో అధికారులు

సారంగాపూర్, డిసెంబర్ 21 : మండలంలోని గూపన్‌పల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో టీజీ రెడ్‌కో ఆధ్వర్యంలో ఇంధన పొదుపుపై విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి మెమొంటోలు ప్రదానం చేశారు. ఇంధన వనరులను భవిష్యత్తు తరాలకు కాపాడే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రెడ్‌కో జూనియర్ మేనేజర్ అరుణ్, ఫీల్డ్ ఆఫీసర్ జగదీశ్ రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





లిఫ్ట్‌కు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది, దవాఖాన గోడలకు పట్టిన పాకురును తొలగిస్తున్న కార్మికులు

# జీజీహెచ్‌లో హడావుడిగా పారిశుద్ధ్య పనులు

**నేడు వైద్యారోగ్య శాఖ మంత్రి రాక నేపథ్యంలో..**

ఖలీల్‌వాడి, డిసెంబర్ 21 : జిల్లాకేంద్రంలోని జీజీహెచ్‌కు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదివారం రానున్నారు. దీంతో దవాఖానలో పేరుకుపోయిన చెత్తాచెదారం, మురికిని కార్మికులతో శుభ్రం చేయించడంతోపాటు లిఫ్ట్‌లకు మరమ్మతులు చేయించారు. ఇటీవల దవాఖానలోని దుస్థితిపై పలు పత్రికల్లో వచ్చినప్పటికీ స్పందించని దవాఖానలో అధికారులు.. మంత్రి రానున్నట్లు తెలియడంతో ఆదరబాదరగా దవాఖాన శుభ్రం చేయించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. 108 అంబులెన్స్‌పై కూడా వైద్యారోగ్య శాఖ మంత్రి ఫొటో లేకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# ఇసుక అక్రమ రవాణా అడ్డుకట్టకు ప్రత్యేక బృందం ఏర్పాటు

పొతంగల్, డిసెంబర్ 21 : మండలంలోని మంజీరా పరీవాహక ప్రాంతాల్లో రాత్రి వేళల్లో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతున్నది. అనుమతి తీసుకున్న దాని కన్నా ఎక్కువ మొత్తంలో ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు గురువారం రాత్రి బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పొతంగల్ మండల మంజీరా పరీవాహక ప్రాంతాన్ని తనిఖీ చేశారు.



శుక్రవారం రాత్రి విధులు నిర్వర్తించిన సిబ్బంది

**ఇసుక అక్రమరవాణాకు అడ్డుకట్టవేసేందుకు బృందం ఏర్పాటు..**

ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు బోధన్ సబ్‌కలెక్టర్ ఆదేశాల మేరకు పోలీస్, రెవెన్యూ సిబ్బందితో శుక్రవారం ప్రత్యేకబృందాన్ని ఏర్పాటు చేశామని పొతంగల్ తహసీల్దార్ మల్లయ్య తెలిపారు. ప్రతి రోజూ రాత్రి 9 నుంచి ఉదయం 6 గంటల వరకు కొడిచెర్ల, పొతంగల్, హంగర్గా, కారేగాం, సుంకిని గ్రామాల్లో విధులు నిర్వహిస్తారని, ఇసుక అక్రమంగా తరలించే వాహనాలను సీజ్ చేయడంతోపాటు బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తారని వెల్లడించారు.

# విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

ధర్పల్లి/ కోటగిరి / సిరికొండ, డిసెంబర్ 21 : ధర్పల్లి మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సురేశ్‌బాబు శనివారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. కళాశాల నుంచి ఫోన్ చేస్తే తల్లిదండ్రులు లిఫ్ట్ చేయడం లేదని, నంబర్లను బ్లాక్ చేస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకరించాలని, క్రమం తప్పకుండా కళాశాలకు రాని విద్యార్థుల అడ్మిషన్లను రద్దుచేస్తామని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు కిరణ్‌కుమార్, మహేశ్ పాల్గొన్నారు. కోటగిరి మండలంలోని వల్లభాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఇంటి వద్ద విద్యార్థులు స్మార్ట్ ఫోన్‌లు వాడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలోని విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ చేశారు. సిరికొండలోని ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రెడ్డి, సౌమిత్రి, హేమలత, రమేశ్, సాయన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ధర్పల్లి కళాశాలలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సురేశ్‌బాబు



సీఎం రేవంత్ రెడ్డిని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ.. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డితో కలిసి శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధికి టీయూఎఫ్‌ఐడీసీ ఫండ్ రూ.60 కోట్లు, నియోజకవర్గ అభివృద్ధి ఫండ్ రూ.5 కోట్లు, స్పెషల్ ఫండ్ రూ.100 కోట్లతోపాటు నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయాలని కోరారు. జిల్లాలోని సమస్యలను విన్నవించారు.

*– వినాయక్‌నగర్, డిసెంబర్ 21*

## జీజీహెచ్‌లో సమస్యలు పరిష్కరించాలి

ఖలీల్‌వాడి, డిసెంబర్ 21 : జీజీహెచ్‌లో జరుగుతున్న తప్పిదాలపై విచారణ చేపట్టి, పేద ప్రజలకు నాణ్యమైన వైద్యమందించేలా చూడాలని భీమ్ ఆర్మీ జిల్లా కార్యదర్శి బత్తుల కిష్టయ్య అన్నారు. ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో శనివారం విలేకరులతో మాట్లాడారు. డైట్ టెండర్ల కోసం జూలైలో వేసిన టెండర్లను హోల్డ్‌లో ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. దవాఖానలోని సమస్యలపై వైద్యారోగ్య శాఖ మంత్రికి విన్నవించనున్నట్లు తెలిపారు.

## ముగిసిన సీఎం కప్ క్రీడాపోటీలు

కంఠేశ్వర్, డిసెంబర్ 21 : జిల్లాకేంద్రంలోని పాత కలెక్టరేట్ గ్రౌండ్‌లో ఈనెల 16 నుంచి 21 వరకు కొనసాగిన జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు శనివారం ముగిశాయి. ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ హాజరై, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో టీజీ పెటా, టీఎస్ పెటా అధ్యక్ష, కార్యదర్శులు క్రీడా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, పీఈటీలు, పీడీలు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



కళాశాలలో మాట్లాడుతున్న న్యాయమూర్తి సాయిశివ

కోటగిరి, డిసెంబర్ 21 : విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని బోధన్ కోర్టు న్యామూర్తులు సాయిశివ, పూజిత అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై శనివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఖైసర్‌పాషా, బోధన్ సీఐ వెంకటనారాయణ, ఎస్సై సందీప్ పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్యశిబిరం

రుద్రూర్, డిసెంబర్ 21 : మండలకేంద్రంలోని భారత్ పెట్రోల్ పంపులో లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ ఆధ్వర్యంలో పూర్ణిమ ఎంటర్‌ప్రైజెస్ పెట్రోల్ బంక్ –రుద్రూర్, బాబా ఫిల్లింగ్‌స్టేషన్ –నిజామాబాద్, శ్రీ వెంకటేశ్వర ఫిల్లింగ్ స్టేషన్ సహకారంతో శనివారం మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మెడికవర్ దవాఖాన –నిజామాబాద్, లయన్స్ కంటి ఆసుపత్రి –బోధన్, లలిత దవాఖాన –రుద్రూర్, లైఫ్ కేర్ దవాఖాన – బోధన్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్యపరీక్షలను నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. 9 మందిని కంటి ఆపరేషన్ నిమిత్తం బోధన్ లయన్స్ కంటి దవాఖానకు తరలించారు. 25 మంది డ్రైవర్లు, క్లీనర్లకు ఉచితంగా లక్ష రూపాయల ఇన్సూరెన్స్‌ను చేయించామని భారత్ పెట్రోలియం టెర్రిటరీ మేనేజర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో కంపెనీ సేల్స్ ఆఫీసర్ రితేశ్, ఇంజినీర్ అరుణ్, నర్సాగౌడ్, గంగారెడ్డి, ఎంపీ గంగారాం, శివ సాయి ప్రసాద్, లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ ప్రతినిధులు కేవీ మోహన్, శ్యాం సుందర్ పహాడే తదితరులు పాల్గొన్నారు.

## ఇంటికి నిప్పంటించిన నిందితుడి రిమాండ్

వినాయక్‌నగర్, డిసెంబర్ 21 : తన అత్తింటి వారి ఇంట్లోకి పెట్రోల్ విసిరి నిప్పంటించిన వ్యక్తిపై మూడో టౌన్ పోలీసులు కేసు నమోదుచేసి, శనివారం రిమాండ్‌కు తరలించారు. నగరంలోని త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ ఏరియాలో ఉండే రమేశ్ కొంతకాలంగా తన భార్యతో గొడవలు పడుతున్నాడు. దీంతో ఆమె సుభాష్‌నగర్‌లోని తన తల్లి వారి ఇంటికి వెళ్లింది. రమేశ్ గురువారం తన అత్తగారింటికి వెళ్లి కిటికీలో నుంచి వారి ఇంట్లో పెట్రోల్ పోసి నిప్పంటించి పరారయ్యాడు. రమేశ్ భార్య మూడో టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

## రుద్రూర్‌లో యువకుడికి దేహశుద్ధి

రుద్రూర్, డిసెంబర్ 21 : మండలకేంద్రంలోని ఓ వివాహితను లోబర్చుకునేందుకు యత్నించిన యువకుడికి దేహశుద్ధి చేసిన ఘటన శనివారం చోటుచేసుకున్నది. సుమారు మూడు నెలల క్రితం ఇర్ఫాన్ అనే యువకుడు ఓ వివాహితను లోబర్చుకునే యత్నం చేశాడని, ఈ విషయం వివాహిత కుటుంబీకులకు తెలియగానే పరారీలో ఉన్నాడని వివాహిత బంధువులు తెలిపారు. శనివారం సదరు యువకుడు వివాహిత కుటుంబీకులు, బంధువుల కంటపడడంతో దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.

## మొబైల్ అప్పగింత

సిరికొండ, డిసెంబర్ 21 : మండలంలోని దుప్పితండా గ్రామానికి చెందిన బాలకృష్ణ జూన్‌లో తన మొబైల్ పోగొట్టుకొని, పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్సై రాము సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్‌ను గుర్తించి బాధితుడికి శనివారం అందజేశారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# హామీలను నెరవేర్చలేకే కేటీఆర్‌పై కేసు

- **రేవంత్‌రెడ్డిది రాక్షసానందం**
- **ప్రభుత్వ తీరుపై బీఆర్‌ఎస్ నాయకుల ఆగ్రహం**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఏర్గట్ల, డిసెంబర్ 21: ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక సీఎం రేవంత్‌రెడ్డి, ప్రజల దృష్టి మళ్లించేందుకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై అక్రమంగా కేసులు నమోదు చేయిస్తున్నారని బీఆర్‌ఎస్ పార్టీ ఏర్గట్ల మండలాధ్యక్షుడు రాజపూర్ణానందం ఆరోపించారు. ఏర్గట్ల బీఆర్‌ఎస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫార్ములా ఈ రేస్‌తో హైదరాబాద్‌కు మరింత పేరు వచ్చిందని, దీంట్లో అవినీతి జరిగిందని కుంటి సాకులు చెబుతూ రేవంత్‌రెడ్డి.. రాక్షసానందం పొందుతున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీలో చర్చ పెట్టాలని కేటీఆర్ కోరినా.. రేవంత్‌రెడ్డి భయపడి చర్చ పెట్టడం లేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. తెలంగాణ కోసం కేటీఆర్ పోరాడారని, ఆయన కేసులకు భయపడే రకం కాదన్నారు. సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ సింగసారం గంగారాం, మాజీ ఎంపీటీసీ జక్కని మధుసూదన్, మండల కో–ఆప్షన్ మాజీ సభ్యుడు అశ్రఫ్, బట్టాపూర్ మాజీ సర్పంచ్ సాగర్‌రెడ్డి, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు జైనుద్దీన్, బీఆర్‌ఎస్ ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు దేవుడు నర్సయ్య, కె.చిన్న సాయన్న, ఇశ్వార్, మాజీ ఉపసర్పంచ్ క్యాతం దేవేందర్ రెడ్డి, నాయకులు రొక్కెడ మోహన్, మాస్ గంగాధర్, గన్నారపు రాజేశ్వర్, మేర తిరుపతి, నేత్ర రవి, నీరటి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# అలీసాగర్ నీటి విడుదల



నీటి విడుదలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నవీపేట, డిసెంబర్ 21: మండలంలోని శాఖాపూర్ లిఫ్ట్‌తోపాటు కోస్లీ వద్ద అలీసాగర్ నీటిని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి స్విచ్ఛాన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు చెరుకు పంటను పండిస్తే బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదన్నారు. రైతులు అలీసాగర్ నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ బల్‌రాం, ఉర్దూ అకాడమీ రాష్ట్ర చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రాజేందర్‌కుమార్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, భగవాన్, మహిపాల్‌రెడ్డి, మోస్రా సాయారెడ్డి, రాంచందర్, గోపాల్, తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో నాగనాథ్, ట్రాన్స్‌కో ఏడీఈ ప్రశాంత్ రెడ్డి, ప్రాజెక్టు ఏఈ ప్రణయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీ పట్టివేత

మోర్తాడ్, డిసెంబర్ 21: అనుమతి లేకుండా మోర్తాడ్ నుంచి శుక్రవారం రాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని పట్టుకున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. లారీ డ్రైవర్ సందీప్ పండార్‌ను పట్టుకొని రెవెన్యూ అధికారులకు అప్పగించామన్నారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## మొరం తరలిస్తున్న ట్రాక్టర్లు..

మాక్లూర్, డిసెంబర్ 21: మండలంలోని బోర్గాం(కే) గ్రామ శివారులోని పులాంగ్ వాగు నుంచి అనుమతి లేకుండా మొరం తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు, ఒక జేసీబీని శనివారం పట్టుకున్నట్లు గిర్దావర్ షఫీ తెలిపారు. మొరం తవ్వకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు వాహనాలను పట్టుకొని మాక్లూర్ పోలీసులకు అప్పగించామని తెలిపారు.

## చెక్కుల పంపిణీ

బాల్కొండ, డిసెంబర్ 21: మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో పలువురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకుడు మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు శనివారం అందజేశారు. నాయకులు దేవేందర్, శేఖర్, సంజీవ్, సాగర్, సంతోష్, రమణ పాల్గొన్నారు.

## మధ్యాహ్నభోజనం తనిఖీ

మోర్తాడ్, డిసెంబర్ 21: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో రాజాశ్రీనివాస్ అన్నారు. కమ్మర్‌పల్లి మండలంలోని ఉప్లూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన శనివారం సందర్శించారు. విద్యార్థుల కోసం సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు.

## వానరానికి అంత్యక్రియలు

రెంజల్, డిసెంబర్ 21: మండలంలోని కందకుర్తి గ్రామంలో శనివారం ఓ వానరం మరణించింది. దానికి గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు. ప్రత్యేకంగా తయారుచేసిన రథంపై తీసుకెళ్లి నది ఒడ్డున ఖననం చేశారు.

## ఆలయ భూముల గుర్తింపు సర్వే



సర్వే నిర్వహిస్తున్న అధికారులు

మాక్లూర్, డిసెంబర్ 21: మండలంలోని మానిక్‌బండార్ శివారులో ఉన్న ఐదు గ్రామ దేవతలకు సంబంధించిన భూములపై అధికారులు శనివారం సర్వే నిర్వహించారు. భూమి కొంత భాగం పక్కనే ఉన్న వెంచర్‌లో కలిసిందని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎండోమెంట్, రెవెన్యూ అధికారులు కలిసి గ్రామస్తుల సమక్షంలో సర్వే చేపట్టారు. ఆలయ భూములకు సంబంధించి హద్దులు ఏర్పాటు చేస్తామని గిర్దావర్ షఫీ తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాయిసింగ్, మాజీ ఎంపీటీసీ నర్సాగౌడ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన ఇంద్రజాల ప్రదర్శన

బాల్కొండ, డిసెంబర్ 21 : మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో శనివారం ఇంద్రజాల ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన విద్యార్థులను ఎంతో ఆకట్టుకున్నది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్‌కర్తన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/s Shriram Finance Ltd, Bheemgal Branch, Dist. Nizamabad** agreed to accord Loan to **Borrower: Teegala Thirupathi S/o. Late Teegala Gangadhar,** Age 24 Yrs, Occ: Business, R/o. H.No.1-111/1, Sirikonda Village, Sirikonda Mandal, Nizamabad Dist. on mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(07) days** of this notice. The objections raised afterwards shall be deemed to be "Waived" and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice.

**SCHEDULE PROPERTY**

The Collapsed House bearing G.P.No.7-111, present Open Place in situated at Bada Bheemgal Village of Bheemgal Mandal, Nizamabad District, within the limits of Regn. Sub Dist. Bheemgal, Regn. Dist. Nizamabad, Gram Panchayat Bada Bheemgal, M.P.P. Bheemgal, Z.P.P. Nizamabad. **Admeasuring** Total site Area: 31'-0" X 61'-6" = 1906.50 Sq.Fts or 211.83 Sq.Yds or 177.11 Sq.Mtrs

**Bounded as below: North:** G.P.Road, **South:** G.P.Road, **East:** House of Salipuram Chinna Rajanna, **West:** House of Teegala Narsaiah

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell: 9848094409

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist.Nizamabad** agreed to accord Loan to **Shaheda Begum** S/o Shaikh Haidar, Aged 38 Yrs, Occ:Business, R/o H.No.11-1-566, Road No.1, Vasanth Nagar, Chandra Shekar Colony, Nizamabad (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(07) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

The Existing Tin Shed roofed residential House with Open Place bearing Municipal No.11-1-1968 vide Assessment No. 1046033326, situated in Ward No.11, Block No.1 at Chandra Shekar Colony, Nizamabad within the Municipal Corporation Limits of Nizamabad, under the jurisdiction of Regn.Sub Dist Nizamabad Rural and Dist.Regn. Nizamabad Total Area 74.91 Sq.Yds or 62.63 Sq.Mtrs Tin Shed Roofed Plinth Area 160.00 Sq.fts

**Bounded as below: North:**House of Sudharshan **South:**House of Neeraj **East:**100'-0" wide Road, **West:**House of Neighbours

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell: 9848094409

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist.Nizamabad** agreed to accord Loan to **Mulguri Prasad** S/o Gangaram, Aged 34 Yrs, Occ:Business, R/o H.No.8-20/1, Narsingpally (V) Sirikonda (M), Nizamabad (Dist) (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(07) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

The Open Place of Belongs to House bearing G.P.No.(8-20/1) Property situated at Narsingpally (Nyavanandhi) Village, Sirikonda Mandal, Nizamabad District, Grama Sachivalayam Narsingpally, Mandal Parishad Sirikonda, District and Zilla Parishad Nizamabad, Registration District: Nizamabad, Registration Sub District Bheemgal **Admeasuring total site area 4249.40 Sq.fts or 472.15 Sq.Yds or 394.92 Sq.Mtrs**

**As Bounded by: North ::** House of Mulguri Yellaiah and Road, **South::** House and Open place of Mulguri Chinna Poshanna **East ::** G.P.Road **West ::** House of Mulguri Narsu

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell: 9848094409

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist.Nizamabad agreed to accord Loan to Borrower: **Padamati Lavanya** W/o Padamati Raju, Age 31 Yrs, Occ:Business, R/o H.No.1-138, Palda (V), Nizamabad (M), Nizamabad (Dist) mortgage of the schedule referred property of **Mallaram Posani** (Co-Borrower). The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property..
Hence this notice.

**SCHEDULE OF THE PROPERTY**

The Existing Part of Open place (Towards Southern side) bearing Part of New G.P.No.(1-118/3), vide Assessment No.752, corresponding to Old G.P.No.1-118/1, admeasuring 200.00 Sq.Yards, or 167.22 Sq.Mtrs situated at Palda Village, Mandal Nizamabad Rural, District Nizamabad, within Gram Panchayat limits of Palda Village, Regn.Sub.Dist Nizamabad Rural and Regn.Dist Nizamabad

**Bounded by : North ::** Part of Open Place of Vendor bearing G.P.No.1-118/3 **South ::** Open Place of Sunkari Chinna Sailu **East ::** Open Place of M.Prabhakar **West ::** G.P.Road

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell: 9848094409

## 'సమగ్రశిక్ష' ఉద్యోగులకు మద్దతు



మద్దతు తెలుపుతున్న ఉపాధ్యాయులు

మోర్తాడ్, డిసెంబర్ 21: సమగ్రశిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు మోర్తాడ్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల మండలాలకు చెందిన సోషల్ ఉపాధ్యాయులు శనివారం మద్దతు తెలిపారు. మోర్తాడ్ కాంప్లెక్స్ సమావేశానికి వచ్చిన వారు ఈ సందర్భంగా సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.

## భూసార పరీక్షలపై అవగాహన

బాల్కొండ, డిసెంబర్ 21: సరైన పంట, అధిక దిగుబడులు సాధించడం కోసం రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయాధికారిణి రేష్మ తెలిపారు. మండలంలోని జలాల్‌పూర్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో భూసార పరీక్షలతో కలిగే ప్రయోజనాలను ఆమె రైతులకు వివరించారు. రైతులు మోహన్‌రెడ్డి, దేవేందర్, గంగాధర్, కిషన్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక




స్నేహారెడ్డిని అభినందిస్తున్న డైరెక్టర్లు

బాల్కొండ, డిసెంబర్ 21: మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థి కె.స్నేహారెడ్డి రాష్ట్రస్థాయి అండర్–20 బాలికల కబడ్డీ పోటీలకు ఎంపికైందని ప్రిన్సిపాల్ విజయ్‌కర్తన్ శనివారం తెలిపారు. హైదరాబాద్‌లోని హకీంపేటలో నేటి నుంచి 25వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో ఆమె పాల్గొంటుందని చెప్పారు. స్నేహారెడ్డిని పాఠశాల డైరెక్టర్లు భానుచందర్, లక్ష్మణ్, ఉపాధ్యాయులు అభినందించారు.

# నవీపేట బస్టాండ్‌లో ఆర్టీసీ సిబ్బంది పర్యవేక్షణ



బస్టాండ్‌లో పర్యటిస్తున్న డిపో మేనేజర్ సాయన్న

నవీపేట, డిసెంబర్ 21: నవీపేట బస్టాడ్‌లో మేకల సంత నిర్వహించకుండా, ప్రైవేటు వాహనాలు లోనికి రాకుండా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో నిజామాబాద్ ఆర్టీసీ డిపో–2 మేనేజర్ సాయన్న తన సిబ్బందితో శనివారం బస్టాండ్ వద్ద పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బస్టాండ్ ఆవరణలో మేకల సంత నిర్వహించడంతోపాటు ప్రైవేటు వాహనాలు నిలపడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీంతో బస్టాండ్‌లోకి ప్రైవేటు వాహనాలు రాకుండా, మేకల సంత నిర్వహించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామన్నారు. బస్టాండ్ ఆవరణలోకి ప్రైవేటు వాహనాలు రాకుండా ఇనుప రాడ్లతో కంచె ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆర్టీసీ అధికారులు చేపడుతున్న చర్యలపై ప్రయాణికులు, మండల ప్రజలు, విద్యార్థులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

***రోడ్డు పైన మేకల సంత..***

మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న బాసర రోడ్డుపై శనివారం వ్యాపారులు మేకల సంతను నిర్వహించారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొన్ని నెలలుగా బస్టాండ్‌లో మేకల సంతను నిర్వహించారు. ఆర్టీసీ అధికారులు బస్టాండ్‌లో మేకల సంత నిర్వహించకుండా చర్యలు తీసుకున్నారు. దీంతో వ్యాపారులు బస్టాండ్ ఎదుట రోడ్డుపై సంత నిర్వహిస్తున్నారు. రోడ్డుపై వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు స్థానిక పోలీసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# పాఠశాలల్లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్



విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి భోజనం చేస్తున్న ముప్కాల్ ఎంఈవో జక్కుల రవికుమార్

ముప్కాల్/ మోర్తాడ్/ బాల్కొండ/ శక్కర్‌నగర్, డిసెంబర్ 21: ముప్కాల్ మండలంలోని కొత్తపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్‌కు ఎంఈవో జక్కుల రవికుమార్ పాల్గొని తల్లిదండ్రులతో మాట్లాడారు. పోషకాహారం విలువలను వివరించడంతోపాటు వారితో కలిసి భోజనం చేశారు. హెచ్‌ఎం కొత్తపల్లి శ్రీనివాస్, రిటైర్డ్ గెజిటెడ్ హెచ్‌ఎం శివశంకర్ పాల్గొన్నారు. బోధన్ పట్టణంలోని లయోలా పాఠశాలలో విద్యార్థులు పలు రకాల వంటలను తయారుచేసి ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ సురేశ్ బాబు, డాక్టర్ కృష్ణమోహన్, కొడారి కిశోర్, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు. మోర్తాడ్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆహార దినోత్సవం సందర్భంగా విద్యార్థులు డైనింగ్ హాల్ ఏర్పాటుచేశారు. హెచ్‌ఎం ప్రభాకర్, బాలరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బాల్కొండ జడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులు 80 రకాల వంటలను తయారు చేసి ప్రదర్శించారు. ఎంఈవో రాజేశ్వర్ ఆహార పదార్థాలను పరిశీలించారు. ఉపాధ్యాయుడు ప్రశాంత్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.